క్లుప్తంగా

స్నేహితుడి కుటుంబానికి అండగా..



పోస్టల్ బాండ్ అందిస్తున్న స్నేహితులు

తంగళ్లపల్లి: 'స్నేహానికన్న మిన్నా.. లోకాన లేదురా..' అనే మాటకు మండెపల్లికి చెందిన 2001–2002 పదో తరగతి బ్యాచ్ స్నేహితుల బృందం మరోమారు రుజువు చేశారు. తమతో విద్యను అభ్యసించిన మిత్రుడు లింగంపల్లి పరశురాములు ఇటీవల దుబాయిలో గుండెపోటుతో మరణించగా మేమున్నాం అంటూ ముందుకు వచ్చారు. చేయి చేయి కలిపి బాధిత కుటుంబానికి రూ.52 వేల పోస్టల్ బాండ్‌తోపాటు క్వింటాల్ బియ్యాన్ని ఆదివారం అందజేశారు.

గ్రామపంచాయతీల్లో యువత శ్రమదానం



శ్రమదానం చేస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో

తంగళ్లపల్లి: మండల వ్యాప్తంగా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం యువకులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీవో విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ 2.0లో భాగంగా శ్రమదానం నిర్వహించినట్లు పేర్కొన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణాలు అర్పించిన యోధుడు



విజయరఘునందన్ చిత్రపటానికి నివాళి

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ చిన్నబోనాలలో కెప్టెన్ రఘునందన్‌రావు వర్ధంతి సందర్భంగా 10వ వార్డు కౌన్సిలర్ బోల్గం నాగరాజ్‌గౌడ్ ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ రఘునందన్‌రావు చిన్నబోనాలలో పుట్టడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో చిన్నబోనాల గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్‌లోని పోలీస్ బెటాలియన్‌లో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఎస్. శ్రీనివాస్‌రావు జాతీయ పతాకావిష్కరణ చేసి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు జయప్రకాష్ నారాయణ, పార్థసారథి, శైలజ, బెటాలియన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని ఏఎంసి కార్యాలయం ఎదుట తెలంగాణ సమక్యత దినోత్సవం వేడుకలను ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్ జాతీయ జెండా ఎగురవేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచరిక పాలన నుంచి తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పరిపాలన దశకు పరివర్తన చెందిన రోజన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసి ఒగ్గు నర్సయ్య, ఏఎంసి డైరెక్టర్లు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం జాతీయ జెండాను ఆవిష్కరించి వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమం కోఆర్డినేటర్ మమత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటేశ్, వృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

బోయినపల్లి: ఏఎంసీలో చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు గుడి శ్రీనివాస్‌రెడ్డి, కన్నం సాగర్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

సిరిసిల్లఅర్బన్: బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి రగుడులో నిజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి అధ్యక్షుడు ఏశ పర్షరాములు ఆధ్వర్యంలో బూర బాబాయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వంగ అనిల్‌కుమార్, పోచవేణి గంగయ్య, వెంకటేశం, అజయ్, విష్ణు, లక్ష్మణ్, నరేశ్, ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోయినపల్లి: బస్టాండ్ ప్రాంతంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. నాయకులు ఉదారి నర్సింహాచారి, కొనుకటి హరీశ కిరణ్, శ్రీనివాస్, అనీల్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్, కొండాపూర్, పోతుగల్, ముస్తాబాద్, నామాపూర్, చీకోడు గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాలను ఆదివారం ప్రదర్శించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలో నిర్వహించిన కార్యక్రమాల్లో బీజేపీ మండలాధ్యక్షుడు గొట్టె రామచంద్రం, కిసాన్ సెల్ నాయకులు బెంద్రం శ్రీనివాస్‌రెడ్డి, ప్యాక్స్ వైస్‌చైర్మన్ భూంరెడ్డి పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ భీమేశ్వర ఆలయం సమీపంలో జాతీయ జెండాను ఎగురవేశారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వరరావు, మోహన్‌రావు, బుర్ర శేఖర్, జింక అనిల్, రాజు, నిఖిల్, సంతోష్ ఉన్నారు.

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి రవికిషోర్, తదితరులుపాల్గొన్నారు.

చందుర్తి: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాకేశ్ జాతీయ జెండాను ఎగుర వేశారు. నాయకులు మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండల కేంద్రంలో బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు సంద్యాడపు వెంకటేశ్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

ముస్తాబాద్: ఎల్లారెడ్డిపేట మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



వేములవాడరూరల్: జెండా వందనం చేస్తున్న బీజేపీ నాయకులు



సిరిసిల్లఅర్బన్: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్‌రావు



ముస్తాబాద్‌లో..



చందుర్తిలో..



బోయినపల్లిలో..



సిరిసిల్లఅర్బన్: రగుడులో..



తంగళ్లపల్లిలో..

వీర్నపల్లి: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గునుగుల దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు.

మట్టి గణపతులు పంపిణీ

సిరిసిల్లకల్చరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో హిందూ సాంస్కృతిక సమితి సారథ్యంలో కాణిపాకం వరసిద్ధి వినాయకుడి అభిషేక జలంతో అభిషేకించిన మట్టి గణపతి ప్రతిమలను సమితి అధ్యక్షుడు పత్తిపాక సురేశ్ తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ పత్తిపాక పద్మ, సమితి ప్రతినిధులు చంద్రశేఖర్, శ్రీధర్, మహేశ్ పాల్గొన్నారు.

బోయినపల్లి: మండల కేంద్రంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, జెడ్పీటీసీ కత్తెరపాక ఉమ పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, వైస్ఎంపీపీ నాగయ్య పాల్గొన్నారు.

కోనరావుపేట: మండల కేంద్రంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఎంపీటీసీ చారి పాల్గొన్నారు.

వేములవాడ: మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణేశ ప్రతిమలను ఆదివారం పంపిణీ చేసినట్లు ట్రస్టు ప్రతినిధులు మధు మహేశ్, గొంగ్లళ్ల రవికుమార్, నాగుల చంద్రశేఖర్, పాలాస రాజేందర్ తెలిపారు.



సిరిసిల్లకల్చరల్: మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

తంగళ్లపల్లి: మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు మట్టి వినాయక ప్రతిమలను ఎంపీపీ పడిగెల మానస పంపిణీ చేశారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాని రాంలింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచ్ అనిత, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఎంపీటీసీ కోడి అంతయ్య, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేటల్లో మట్టి వినాయక ప్రతిమలను ఎంపీపీ జనగామ శరత్‌రావు, ఎల్లారెడ్డిపేట జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, సెస్ డైరెక్టర్లు అంజిరెడ్డి, కృష్ణాహరి, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సుభాష్, నందు తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండల కేంద్రంలో ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ పాటి దినాకర్ మట్టి వినాయకులను పంపిణి చేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఎంపీటీసీ అరుణ్ కమార్, నాయకులు పాల్గొన్నారు.

చందుర్తి: మండల కేంద్రంలో మట్టి గణపతులను బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య. కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, చందుర్తి సింగిల్‌విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పోన్నాల శ్రీనివాస్‌రావు, మండల కోఆప్షన్ బత్తుల కమలాకర్, నాయకులు పాల్గొన్నారు.



చందుర్తిలో..



బోయినపల్లిలో..



కోనరావుపేటలో..



వీర్నపల్లిలో..

స్వచ్ఛత సాధించేందుకు అందరూ కృషి చేయాలి

- మున్సిపల్ కమిషనర్ అన్వేశ్
- పట్టణంలో స్వచ్ఛత లీగ్ ర్యాలీ



స్వచ్ఛత అవగాహన ర్యాలీలో చైర్‌పర్సన్ మాధవి, కమిషనర్ అన్వేశ్

వేములవాడ: స్వచ్ఛత సాధించుకునేందుకు అందరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ అన్వేశ్ అన్నారు. ఆదివారం స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలకు శానిటేషన్‌పై అవగాహన కల్పించారు. ప్రజలు, వ్యాపారులు రోడ్డుపై చెత్త ఎవరు వేయరాదన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తగా వేరు చేయడంతో కంపోస్టుగా తయారు చేస్తామన్నారు. దీంతో ప్రజలెవ్వరూ రోగాల బారిన పడకుండా ఉంటారన్నారు. పాలకవర్గం కృషి, ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, శానిటేషన్ సిబ్బంది కృషితోనే 2022లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛత అవార్డు వేములవాడ మున్సిపల్‌కు దక్కిందన్నారు. ఈ ఏడాది కూడా ప్రజలు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛత అవార్డు రావడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, మున్సిపల్ మేనేజర్ సంపత్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, మున్సిపల్ వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, సానిటేషన్ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

గంభీరావుపేట: మండలంలోని సముద్రలింగాపూర్ గ్రామంలో ఆదివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ మోతె రాజిరెడ్డి స్వయంగా చీపురు పట్టి రోడ్డు శుభ్రం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ రామానుజాగౌడ్, ఎంపీటీసీ పర్శరాములు, రాజారాం పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి



బోయినపల్లిలో విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న నాయకులు

గంభీరావుపేట/ముస్తాబాద్/రుద్రంగి/బోయినపల్లి: విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



గంభీరావుపేట: వేడుకల్లో విశ్వబ్రాహ్మణులు

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం



బోయినపల్లి: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

బోయినపల్లి: దేశంలో కొత్తగా విశ్వకర్మ యోజన పథకం ప్రవేశపెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో ఆదివారం మండల బీజేపీ నాయకులు ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ప్రధాని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, నాయకులు ఉదారి నర్సింహాచారి, పరశురాం, కొనుకటి హరీశ్, రాజూరి కిరణ్, చెన్నాడి రాజిరెడ్డి, ఐల మహేశ్ కృష్ణ, బొంగాని అశోక్ పాల్గొన్నారు.

చేతివృత్తుల వారికి చేయూతపై హర్షం

గంభీరావుపేట: చేతి వృత్తుల వారికి కేంద్ర ప్రభుత్వం చేయూతనందిస్తోందని బీజేపీ నాయకులు అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా కేంద్రం విశ్వకర్మ యోజన పథకం అమలుకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలకేంద్రంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. మండలంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్‌రెడ్డి, గోపి, మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, కొక్కు దేవేందర్‌యాదవ్, రాయేశం, మల్లారెడ్డి, ప్రభాకర్, గంట అశోక్, దేవసాని క్రిష్ణ, ప్రసాద్‌రెడ్డి, స్వామిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావుపల్లి పద్మశాలీ సంఘం కార్యవర్గం

బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలీ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నక్క నారాయణ, అధ్యక్షుడిగా నక్క జనార్దన్, ప్రధానకార్యదర్శిగా మామిడాల జగన్నాథం, కోశాధికారిగా నక్క ఊశాలు, ప్రచార కార్యదర్శిగా నక్క శ్రీకాంత్, ప్రధాన సలహాదారులుగా దూస రాజశేఖర్ ఎన్నికయ్యారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



వేములవాడరూరల్: కేక్ కట్ చేస్తున్న నాయకులు



వేములవాడఅర్బన్: ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ముస్తాబాద్/వేములవాడరూరల్/వేములవాడఅర్బన్/చందుర్తి/రుద్రంగి/వీర్నపల్లి: జిల్లావ్యాప్తంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు పోంచెట్టి రాకేశ్, దేవెందర్ రెడ్డి, బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.



రుద్రంగి: కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

సంక్షిప్త వార్తలు

అన్నదానం

వేములవాడ: మై వేములవాడ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం 200 మందికి అన్నదానం చేశారు. 870 రోజులుగా నిత్యం పేదలకు అన్నదానం చేస్తున్నారు.

ఆర్థికసాయం అందజేత

కోనరావుపేట: మండలం కనగర్తి గ్రామానికి చెందిన పులి నిర్మల–రవి దంపతులకు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి భాస్కర్ రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. నిర్మల కూతురు(8నెలలు) అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆస్పత్రిలో చాలా డబ్బులు ఖర్చు అయ్యాయి. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ రఫీ, చందు, సాయి, శేఖర్, శ్రావణ్, అరుణ్ ఉన్నారు.

ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్‌కు సన్మానం

వీర్నపల్లి: వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనా ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, డైరెక్టర్లు పెంట దేవరాజును ఆదివారం ఘనంగా సన్మానించారు. సర్పంచులు కరుణ, శ్రీనివాస్, రవి, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

కౌలు రైతు కుటుంబానికి గల్ఫ్ మిత్రుల చేయూత

ముస్తాబాద్: ముస్తాబాద్‌కు చెందిన అనమేని నర్సింలు కౌలు రైతు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందగా బాధిత కుటుంబానికి దుబాయ్, షార్జాలో ఉన్న పరస తిరుపతి మిత్ర బృందం రూ.6500 పంపించింది. ప్రవాసీ మిత్ర జనగామ శ్రీనివాస్ ద్వారా నగదు అందజేసింది. అలాగే ఐఎంఏ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ చింతోజు శంకర్ రూ.5 వేలు, ముస్తాబాద్ మిత్ర యూత్ రూ.5,500 బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, సంతోష్‌రావు, రమేశ్‌రెడ్డి, గజ్జెల రాజు, భాను, బుర్ర శ్రీను, రాములు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

వీర్నపల్లి: మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కముటం నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. దాసారం లింబాద్రి రూ.50 వేలు, నీరటి కాంతవ్వ రూ.25 వేలు, తౌటు పెద్ద నాగవ్వ రూ.15 వేల చెక్కులు పంపిణీ చేశారు.

ముస్తాబవుతున్న మండపాలు

బోయినపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాలు నవరాత్రి ఉత్సవాల కోసం ముస్తాబు అవుతున్నాయి.

రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు పరామర్శ

చందుర్తి: మండలంలోని మూడపల్లి గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు గుండెకు శస్త్ర చికిత్స జరగ్గా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ఆదివారం సాయంత్రం పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మాజీ అధ్యక్షుడు మరాఠి మల్లిక్, చందుర్తి సింగిల్‌విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్, రామన్నపేట సర్పంచ్ దుమ్ము అంజయ్య, వైస్ఎంపీపీ అబ్రహం, నాయకులు బైరగోని రమేశ్, దారం బాల్‌రెడ్డి ఉన్నారు.

విజయభేరికి తరలిన కాంగ్రెస్ నేతలు



బోయినపల్లి: విజయభేరికి తరలుతున్న నాయకులు

సిరిసిల్లటౌన్/ముస్తాబాద్/గంభీరావుపేట/బోయినపల్లి/తంగళ్లపలి/ముస్తాబాద్/రుద్రంగి: చందుర్తి: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభకు సిరిసిల్ల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. సోనియా గాంధీ హాజరైన కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణగౌడ్, సంగీతం శ్రీనివాస్ మండల శాఖ అధ్యక్షులు జాలగం ప్రవీణ్ టోని, హమీద్, చింతపంటి రామస్వామి, వన్నెల రమణారెడ్డి, యెల్ల బాల్‌రెడ్డి, తూము జలపతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, డీసీసీ కార్యదర్శులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె లింగం, గ్రామ శాఖ అధ్యక్షులు ఉన్నారు. నాయకులు పాల్గొన్నారు.



సిరిసిల్లటౌన్: సభకు తరలుతున్న నాయకులు